SACRIFICE
316

# సజీవ యాగము

*"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."*
రోమా 12:1-2

**మీ బలియాగము.** మీ శరీరమును *"పరిశుద్ధమును, సజీవ యాగము"* గా సమర్పించుకొనుడనే హెచ్చరిక తరచుగా తప్పుగా అర్థం చేసుకొనబడింది. అయితే, ప్రభువైన యేసు క్రీస్తులో కేవలం ఒక విశ్వాసిగా ఉండడం కంటే అధికంగా ఉండడంలో సరియైన విధానాన్ని మీకు చూపించడానికి ఇది చాలా ప్రాముఖ్యం. మొదటి వచనం, రక్షణ పొందిన తరువాత ప్రతీ విశ్వాసి దేవునికి ఒక నిర్దిష్టమైన బలియాగము చెయ్యడానికి సవాలు చేస్తుంది. ఆ బలియాగము తరువాత జీవితం కోసం రెండవ వచనం హెచ్చరికలను ఇస్తుంది. ప్రతిదినము మీ సిలువను ఎత్తుకొని మోయడంలో భాగంగా, ప్రతిరోజు దేవునికి లోబడి ఉండండి, లూకా 9:23. అయితే, రోమా 12:1 వచనం ఉద్దేశ్యం అది కాదు. ఇది *"మీ శరీరములను సమర్పించుకొనుటకు"* ఆజ్ఞాపిస్తుంది. అంటే దేవునికి *శాశ్వతంగా ఒక్కసారే* సమర్పించుకోవడం, లోబడడం, దేవునికి సంపూర్ణ విధేయత చూపడం అని అర్థం. అది రక్షణ కాదు. రక్షణ కేవలం ప్రభువైన క్రీస్తు బలియాగము మీద ఆధారపడి ఉంది. ఇది విభిన్నమైనది. ఇది మీ బలియాగము. ఇది ప్రతిదిన బలియాగము కాదు. ఇది మీ జీవితాన్ని షరతులు లేకుండా, శాశ్వతంగా దేవునికి సజీవమైన, పరిశుద్ధమైన, అనుకూలమైన బలి యాగముగా అర్పించడం. ఇది ఆయన మహిమ కోసం, ఆయన నిరాటంకమైన ఉపయోగం కోసం మిమ్ములను మీరు స్వచ్ఛంద బహుమానంగా దేవునికి అర్పించుకోవడం.

**ఈ బలియాగమును ఎందుకు అర్పించాలి?** ఆయన కనికరముల కారణంగా ఇది చెయ్యాలి. రోమా పత్రిక 1-11 అధ్యాయాలు దేవుని కనికరములను వివరిస్తున్నాయి. ఆ కనికరముల కారణంగా దేవుడు మిమ్ములను ఏమి చేయమని కోరుకుంటున్నాడో రోమా 12:1 మీకు చెపుతుంది. మీ బలియాగము *తరువాత* జీవితం కోసం రోమా 12:2 మీకు రెండు హెచ్చరికలను ఇస్తుంది. మిమ్ములను రక్షించడంలోనూ, పరిశుద్ధపరచడంలోనూ దేవుని గొప్ప కనికరములు ఆ మొదటి పదకొండు అధ్యాయాలలో వివరించబడ్డాయి. కాబట్టి, మిమ్ములను మీరు దేవునికి సమర్పించుకోండి. ఆయన ఈ జీవితంలోనూ, నిత్యత్వంలోనూ మిమ్ములను ఆశీర్వదిస్తాడు. అయితే, మీ బలియాగానికి సరియైన ప్రేరణ మీ యెదుట లేదు. అది మీ వెనుక ఉంది. మీ సరియైన ప్రేరణ దేవుడు ఇప్పటికే చేసిన దాని మీద ఆధారపడి ఉంది. మేకుల గాయాలున్న తన చేతులను ప్రభువైన యేసు మీ వైపు పైకెత్తి, "నేను మీ కోసం ఇంత చేసిన తరువాత, నా కోసం ఇది చేయండి" అని చెపుతున్నట్లు ఊహించుకోండి. రోమా 12:1 వచనం అర్థం ఇదే.

**ఒకేసారి బలియాగము ఎందుకు?** ఎందుకంటే రోమా 12:1-2 వచనములలోని మాటల అర్థం అదే. 12:2 లోని *"లోక మర్యాదను అనుసరింపక", "రూపాంతరము పొందుడి"* అనే క్రియా పదములు వర్తమాన కాలంలో ఉన్నాయి. అంటే ఆ రెండు పనులను ఇప్పుడు చేయండి, మీ జీవితాంతం వాటిని చేస్తూ ఉండండి. అయితే, 12:1 లోని *"మీ శరీరములను సమర్పించుకొనుడి"* అనే క్రియాపదం గ్రీకు భాషలో సాధారణ వర్తమాన కాలంలో లేదు. గ్రీకు భాషలో, దాని అర్థం ఒకేసారి చేసే క్రియ. దానిని చేస్తూ ఉండడం అని దాని అర్థం కాదు. దాని అర్థం, ఒక్కసారే శాశ్వతంగా చేయడం. అది మిమ్ములను మీరు దేవునికి నిర్ణయాత్మకంగా సమర్పించుకోవడం మిమ్ములను మీరు ఆయనకు బలియాగముగా అర్పించుకోండి. రోమా 12:1 మీ బలియాగము గురించి చెపుతుంది. ఇది మిమ్ములను మీరు శాశ్వతంగా దేవుని బలిపీఠం మీద ఉంచుకోవడం గురించినది.

**రెండు ఉదాహరణలు.** ద్వితీయోపదేశకాండము 15:12-17 దీనికి ఒక ఉదాహరణను అందిస్తుంది. విమోచించబడిన ఒక హెబ్రీ బానిస తన యజమానునికి *స్వచ్ఛందంగానూ, శాశ్వతంగానూ* తిరిగి బానిసగా ఉండునట్లు మారడానికి నిర్ణయించుకొంటాడు. ఆ ఎంపిక యజమాని గత కరుణల మీద ఆధారపడి ఉంది. తన యజమాని కోసం బానిసకు ఉన్న ప్రేమచేత ఇది ప్రేరేపించబడింది. అది శాశ్వతమైనది. బానిస జీవితాంతం యజమానికి దాసునిగా ఉంటాడని సూచిస్తూ, అతని చెవిని గుచ్చడానికి శూలం వినియోగించబడేది. ఈ బానిసత్వం బానిస ఎంపిక. అది అతనిపై బలవంతంగా రుద్దబడలేదు. అది ఒక శాశ్వతమైన నిర్ణయం. పాత నిబంధనలోని జంతు బలులలో మరొక ఉదాహరణ ఉంది. బలిపీఠం మీద ఉంచడానికి జంతువు అంగీకారయోగ్యంగా ఉండాలి. రోగముతో ఉన్నది లేదా కళంకముతో ఉన్న జంతువు అంగీకరించబడదు, లేవీయకాండము 1-5. అది రోమా 12:1 మీ బలియాగము యొక్క పరిశుద్ధమైన, అనుకూలమునైన భాగాన్ని వివరిస్తుంది. బలి అర్పించబడిన జంతువు చనిపోయి ఉండడం ఆ బలిలోని శాశ్వతత్వాన్ని వివరిస్తుంది. బలిపీఠం వేడిగా ఉన్నప్పుడు బలి అర్పించబడిన ఏ జంతువు కూడా దాని నుండి ప్రాకిపోలేదు. ఏ యాజకుడు కూడా రోజు అంతంలో జంతువును మరొక రోజు అర్పించడానికి వెనుకకు తీసుకొని వెళ్ళలేదు. అది శాశ్వతమైన బలి. రోమా 12:1 మీ బలియాగము వేడిగా ఉన్నప్పుడు మీరు దానిని బలిపీఠం నుండి తీసివేసినట్లయితే అది ఎన్నడూ రోమా 12:1 బలియాగము కాదు.

**మీ బలియాగమును పునరావృతం చేయడం.** మీ రోమా 12:1 బలియాగమును మీరు ఎప్పుడైనా పునరావృతం చేయాలా? అవును, మీ బలియాగము అంగీకరించబడకపోయినట్లయితే. రోమా 12:1 బలియాగము సజీవమైనదిగా, పరిశుద్ధనదిగా, అంగీకారయోగ్యమైనదిగా ఉండాలి. మీరు సజీవంగా ఉన్నారు ఎందుకంటే, మీరు ప్రభువైన క్రీస్తును విశ్వసించిన మీదట, *"మరణములోనుండి జీవములోనికి దాటియున్నారు,"* యోహాను 5:24. పరిశుద్ధమైన బలియాగాముగా ఉండడం మీ బాధ్యత. పాత నిబంధన కాలంలోని జంతువులు బలి అర్పించడానికి అంగీకారయోగ్యంగా ఉండాలి. ఏ జంతువూ పరిపూర్ణంగా ఉండదు. అయితే అది వ్యాధి లేకుండా, ఆరోగ్యంగా, కళంకము లేకుండా ఉండాలి. రోమా 12:1 బలియాగముకు ఇది రెండు విషయాలను ఉదాహరిస్తుంది. మొదటిది, మీ బలి వ్యాధిరహితంగా ఉండాలి. పాపం, దేవుని నుండి యెడబాటు వ్యాధి రక్షణ చేత స్వస్థపరచబడాలి. ఆ కారణంగా రోమా 12:1 కేవలం విశ్వాసుల కోసం మాత్రమే వ్రాయబడింది (ఆ వచనంలోని "సహోదరులారా" అనే పదం ద్వారా ఇది సూచించబడింది). అవిశ్వాసి బలియాగము అంగీకరించబడదు, ఎందుకంటే అది రక్షణకు *ముందు* కాకుండా రక్షణ *తరువాత* అర్పించబడాలి. మీరు ఆయనను వెంబడించడానికి ముందుగా మీరు ప్రభువైన యేసు వద్దకు రావాలి. మీ రక్షణ గురించి నిశ్చయత కలిగియుండండి, www.Gospel316.org ను సందర్శించండి. పరిశుద్ధమైన భాగం ఒక విశ్వాసి జీవితంలో అంగీకరించదగిన ఆత్మీయ పరిశుద్ధత స్థాయిని సూచిస్తుంది. అప్పుడు మాత్రమే మీ రోమా 12:1 బలియాగము దేవునికి అంగీకారయోగ్యంగా ఉంటుంది. *"ఎవడైనను వీటిలో చేరక తన్ను తాను పవిత్ర పరచుకొనినయెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు సిద్ధపరచబడి, ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును"* 2 తిమోతి 2:21. మీరు పరిపూర్ణులు ఉండలేరు. అయితే, మీరు తగినంత ఆత్మీయ ఆరోగ్యం, పరిశుద్ధత స్థాయితో మిమ్ములను మీరు సమర్పించుకోవచ్చు. సజీవమైన, పరిశుద్ధమైన మీ బలియాగము దేవునిచే అంగీకరించబడిన తరువాత, మీరు దానిని మరల అర్పించవలసిన అవసరం లేదు. అయితే, మీ బలియాగము తాత్కాలికమైనందువల్ల గానీ లేదా అది పరిశుద్ధముగా లేనందువల్ల గానీ దేవునికి అంగీకారయోగ్యం కాకపోయినట్లయితే, దానిని మరల అర్పించడం అవసరం. మిమ్ములను మీరు శాశ్వతమైన, సజీవమైన, పరిశుద్ధమైన పవిత్రమైన బలియాగముగా అర్పించుకోండి. స్వచ్ఛందంగానూ, శాశ్వతంగానూ మిమ్ములను మీరు దేవునికి దాసులుగా చేసుకోండి. దీనిని అజాగ్రత్తగా చేయవద్దు. రక్షణ పొందిన తరువాత ఇది చాలా గంభీరమైన నిర్ణయం. మీ బలియాగము అంగీకరించబడిన తరువాత ప్రభువైన యేసు క్రీస్తు నిజమైన శిష్యునిగా రోమా 12:2 లోకమర్యాదను అనుసరించక, రూపాంతరం పొందు జీవితం వైపుకు కదలండి. మెట్టుకు ఆయన మీ కోసం చేసాడు, మీరు దీనిని ఆయన కోసం చెయ్యండి!

**మీ బలియాగము తరువాత జీవితం.** *"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి,"* రోమా 12:2. ఈ వచనం, మీ రోమా 12:1 బలియాగము తరువాత జీవితం కోసం హెచ్చరికలను ఇస్తుంది. ఈ హెచ్చరికలు వర్తమాన కాలంలో ఉన్నాయి, అంటే అనుసరించకుండా, నిరంతరం మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరం చెందడానికి కొనసాగండి. ఈ లోకపు పాపపు క్రియలను అనుగుణంగా ఉండకండి, వాటిని అనుసరించవద్దు. ఒక విశ్వాసిగా మీరు ఎలా ఉండాలో ఈ లోకం నిర్ణయించనివ్వకండి. రోమా 12:2 మిమ్మల్ని *"మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరం చెందండి" అని హెచ్చరిస్తుంది. రూపాంతరం చెందడం* అని అనువదించబడిన గ్రీకు పదం మత్తయి 17:2, మార్కు 9:2లో ప్రభువైన యేసు గురించి ఉపయోగించిన పదమే. అక్కడ ఆయన *రూపాంతరం చెందాడని చెప్పబడింది.* రోమా 12:2 అనేది మీ మనస్సు మారి నూతనపరచబడడం (పునరుద్ధరణ, మేలు కోసం సంపూర్ణ మార్పు) ద్వారా రూపాంతరం చెందమని చేసే ఒక హెచ్చరిక. ఆ రూపాంతరం (గొంగళి పురుగు సీతాకోకచిలుకగా మారడం కంటే అసాధారణమైనది) మీరు దేవుని వాక్యాన్ని నేర్చుకుని, దాని ప్రకారం జీవించినప్పుడు నెరవేరుతుంది. మీ రోమా 12:1 బలియాగాన్ని అర్పించండి. లోకపు అచ్చులో నలిగిపోవద్దు. మీరు దేవుని వాక్యాన్ని నేర్చుకుని, దాని ప్రకారం జీవించినప్పుడు రూపాంతరం చెందండి. అప్పుడు మీరు దేవుని చిత్తాన్ని వివేచిస్తారు, దాని ప్రకారం జీవించగలరు.

**"మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు".**

**రోమా 12:2**

---

సజీవ యాగము © 2026 by John D. Morris III is published by Acts One Eight. పూర్తి ప్రకటనతో సహా, దానిలోని విషయాన్ని మార్చకుండా మీరు దీనిని స్వేచ్ఛగా ముద్రించుకోవచ్చు, నకలు తీసుకోవచ్చు, పంపించవచ్చు, ఈమెయిల్ చేసుకోవచ్చు లేదా సందేశంగా పంపించవచ్చు. మీ పరిచర్య లేదా సంఘం పేరు లేదా లోగోను మొదటి పేజీ పైభాగంలో మీరు చేర్చవచ్చు. మీ సంప్రదింపు సమాచారాన్ని రెండవ పేజీ దిగువన ఉన్న గీతకు పైన చేర్చవచ్చు. *Sacrifice316* (బలియాగము316) కేవలం బైబిలు ఆధారితమైనది. ప్రభువైన యేసును కేవలం విశ్వసించేవారిగా ఉండడానికే పరిమితం కాకుండా, మనుష్యులు ఆత్మీయంగా ఎదగడానికి సహాయపడడానికి ఇది ఉనికి కలిగి యుంది. మీరు యాక్ట్స్ వన్ ఎయిట్ (వీలైతే ఆంగ్లంలో)ను ఈ కింది చిరునామాకు ఇమెయిల్ చేయవచ్చు: Hello@Mail316.org. www.ChristianLingua.com. చేత అనువాద సేవలు సమకూర్చబడ్డాయి. సజీవ యాగము అంశము www.Sacrifice316.org నందు 48 భాషలలో ఉచితంగా అందుబాటులో ఉంది. తెలుగు అనువాదంలోని ఉల్లేఖనాలు ది బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా, పరిశుద్ధ గ్రంథం 2023 Ministry Edition నుండి తీసుకోబడ్డాయి. ఈ అనువాదంలోని బైబిల్ ఉల్లేఖనాలు వీటి నుండి తీసుకోబడ్డాయి: ది బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా, పరిశుద్ధ గ్రంథం.